ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.30.05.2025 సమయం.1905గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో 47 వేల 600 కోట్ల రూపాయల విలువైన 15 భారీ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.
2. వాస్తవాధీన రేఖ వెంబడి పాకిస్తాన్ జరిపిన ఫిరంగి దాడుల్లో నష్టపోయిన నివాసితులకు కేంద్ర మంత్రి అమిత్ షా ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు.
3. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన పౌరులను కాపాడుకునే హక్కు భారత్ కి ఉందన్న విషయాన్ని ప్రపంచం యావత్తు ఇప్పుడు గుర్తించిందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ చెప్పారు.
4. ఐపిఎల్ క్రికెట్ లో ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు ఛండీగడ్ మహరాజ యాదవేంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు, ముంబయి ఇండియన్స్ జట్టు ఆడతాయి.

REV. EVE. PM KANPUR VISIT

ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో 47 వేల 600 కోట్ల రూపాయల విలువైన 15 భారీ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోది శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చున్నీగంజ్ కి - నయా గంజ్ కి మధ్య కొత్తగా నిర్మించిన కాన్పూర్ మెట్రో కారిడార్ కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను మన దేశం పూర్తిగా ధ్వంసం చేయడంతో ఆపరేషన్ సిందూర్ రూపంలో భారత ఆడబిడ్డల రౌద్రం, బాధను యావత్ ప్రపంచం చూసిందని అన్నారు. భారత సాయుధ దళాల వీరత్వం, ధైర్య సాహసాలను చూసిన పాకిస్తాన్ కాల్పుల విరమణకు ప్రాధేయపడిందని నరేంద్రమోది చెప్పారు. ఉగ్రవాదంపై భారత పోరాటంలో మూడు స్పష్టమైన సూత్రాలను ప్రధానమంత్రి వివరించారు. ప్రతి ఉగ్రవాది దాడికి భారతదేశం బలమైన స్పందన తెలియజేస్తుందని, రెండవది భారత్ అణ్వస్త్ర బెదిరింపులకు ఎంత మాత్రం లొంగదని, ఈ బెదిరింపుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఇక మూడవది ఉగ్రవాదల సూత్రధారులను, వారికి ఆశ్రయం కల్పించే ప్రభుత్వాలను ఒకేలా చూస్తుందని అన్నారు.

(బైట్)

కాగా, అమృత్ భారత్ రైల్వే స్టేషన్ కార్యక్రమం కింద ఉత్తర ప్రదేశ్ లో ప్రభుత్వం 150 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసిందని నరేంద్రమోది వివరించారు.

ఎన్.ఎస్.డి.

REV. J&K HM SHAH

ఇటీవల పాకిస్తాన్ జరిపిన ఫిరంగి దాడుల్లో నష్టపోయిన వాస్తవాధీన రేఖ వెంబడి నివాసితులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక సహాయ ప్యాకేజిని ప్రకటించారు. 90 వేల భూగర్భ బంకర్లకు అదనంగా, అదనపు చర్యలు తీసుకొని సరిహద్దు నివాసితుల భద్రత, రక్షణను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. పూంచ్ పట్టణంలో ఈరోజు ఆయన మాట్లాడుతూ... పాకిస్తాన్ ఫిరంగి గుళ్ళ దాడిలో నష్టపోయిన ప్రాంతాల్లో ప్రస్తుతం నష్టం అంచనా జరుగుతోందని చెప్పారు. అంతకుముందు ఆయన ఆ దేశ ఫిరంగి గుళ్ళ దాడిలో మరణించిన

వారి కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేస్తుందని అన్నారు.

(బైట్)

ఎన్.ఎస్.డి.

రాజ్ నాధ్ సింగ్

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన పౌరులను కాపాడుకునే హక్కు భారత్ కి ఉందన్న విషయాన్ని ప్రపంచం యావత్తు ఇప్పుడు గుర్తించిందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ చెప్పారు. పాకిస్తాన్ తన భూభాగంలో పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని తన స్వహస్తాలతోనే పెకలించి వేయాలని ఆయన చెప్పారు. హఫీజ్ సయీద్, మసూద్ అజార్ వంటి కరుడుగట్టిన ఉగ్రవాదులను భారత్కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. గోవా తీరంలో ఈరోజు మనదేశంలో తొలిసారిగా పూర్తిగా దేశీయంగా నిర్మించిన విమాన వాహక INS విక్రాంత్ లో అధికారులు, నావికులను ఉద్దేశించి రాజ్ నాధ్ సింగ్ ప్రసంగిస్తూ... ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, ఉగ్రవాదం పై మన దేశం ప్రారంభించిన పోరాటమని ఆయన చెప్పారు.

ఎన్.ఎస్.డి.

I&B SECY

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ సంస్థ తాత్కాలిక క్యాంపస్ ను వచ్చే నెల ముంబైలో ప్రారంభిస్తామని, రానున్న కొద్ది సంవత్సరాల్లో ఇది పూర్తిస్థాయిలో ఏర్పాటు అవుతుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు న్యూఢిల్లీలో ఈరోజు భారత పరిశ్రమల సమాఖ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ... ఈ సంస్థ ద్వారా యువ క్రియేటర్లకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఈనెల ముంబైలో జరిగిన వేవ్స్ సదస్సు గురించి జాజు మాట్లాడుతూ... భారత్ లో ఉన్న సాఫ్ట్ పవర్ సృజనాత్మక శక్తి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహం వ్యక్తం అయిందని చెప్పారు. వేవ్స్ బజార్ తొలి సంచికలో 1300 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే వాణిజ్య ఒప్పందాలు, లావాదేవీలు కుదిరాయని కూడా సంజయ్ జాజు వివరించారు.

ఎన్.ఎస్.డి.

AI

ఇండియా ఏఐ మిషన్  లో గణనీయమైన ప్రగతి సాధించామని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక పరిజ్ఞాన మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు న్యూఢిల్లీలో "మేక్ AI - ఇన్ ఇండియా, మేక్ ఏఐ ఫర్ ఇండియా" అనే కార్యక్రమంలో వైష్ణవ్ మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామీకరించే విషయంలో ప్రధానమంత్రికి ఎంతో స్పష్టత ఉందని అంటే సాంకేతిక పరిజ్ఞానం కేవలం కొద్ది మంది చేతుల్లో కాక సమాజంలో అధిక భాగం వారికి అందుబాటులో ఉండాలి అన్నది ఆయన దృక్పథమని చెప్పారు. ఎఐ కంప్యూటర్ సేవల నమోదు చేపట్టనున్నామని, దీని ద్వారా అంకుర పరిశ్రమలు, పరిశోధకులు, విద్యార్థులకు గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ కామన్ కంప్యూటింగ్ సౌకర్యాలు లభిస్తాయని వైష్ణవ్ తెలియజేశారు.

ఎన్.ఎస్.డి.

SP NEET

జూన్ 15వ తేదీన జరగవలసిన నీట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్ష రెండు షిఫ్ట్ లలో కాకుండా ఒక షిఫ్ట్ లోనే నిర్వహించాలని సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది.  ఒకటే షిఫ్టులో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, మొత్తం పరీక్ష పూర్తి పారదర్శకతతో జరిగేలా చూడాలని జస్టిస్ విక్రమ్ నాథ్ అధ్యక్షతన గల ధర్మాసనం ఆదేశించారు.

SHEKHAWAT-CII

భారతదేశం పట్ల ప్రపంచ అభిప్రాయం గణనీయంగా మారిందని, తమ దేశం పట్ల భారత పౌరుల అభిప్రాయం కూడా సానుకూలంగా మారిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు CII వార్షిక వాణిజ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ... మన దేశం సాంస్కృతిక, చారిత్రక సుసంపన్నమైన సంపదకు పేరు గాంచిందని, ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది మన దేశం వచ్చి మన జ్ఞానం, వివేకం నేర్చుకుంటున్నారని చెప్పారు.

భారత పర్యాటక రంగం గురించి షెకావత్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందించిన గణనీయమైన మౌలిక సదుపాయాల మద్దతు కారణంగా పర్యాటక రంగం అత్యున్నత శిఖరాలకు

చేరుకుందని చెప్పారు. మనదేశంలో పర్యాటకానికి అంతర్జాతీయ పర్యాటకం కంటే అత్యధిక సమర్థత, ఆకర్షణ వుందని అన్నారు. మన దేశం పర్యాటక పరిశ్రమలో విప్లవం తీసుకువచ్చిందని, ఇది అతి వేగంగా వృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

ఎన్.ఎస్.డి.

MISS WORLD

మిస్ వరల్డ్ తుది పోటీ రేపు సాయంత్రం హైదరాబాద్ లోని HICC లో జరుగనుంది. నెల రోజులపాటు జరిగిన వివిధ పోటీలు, సామాజిక కార్యకలాపాలు, స్ఫూర్తిదాయిక సవాళ్ళ అనంతరం, బాలీవుడ్ తారల ఆకర్షణీయ ప్రదర్శనల మధ్య 108 మంది వివిధ దేశాల సుందరీమణులు పోటీ పడతారు. 2017 మిస్ వరల్డ్ మానుషీ చిల్లర్ తో పాటూ, పలువురు బాలీ వుడ్ నటులు ఈ సందర్భంగా ప్రదర్శనలు ఇస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు, సామాజిక సేవకుడు సోనూ సూద్ మిస్ వరల్డ్ హుమానిటేరియన్ పురస్కారాన్ని అందుకోనున్నారు.

RETIREMENT

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో ఇంజనీరింగ్ విభాగంలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించిన సీనియర్ ఇంజనీర్లు ch భవానీ, కే కనకదుర్గ ఈ రోజు పదవీ విరమణ చేశారు. అలాగే, ఆకాశవాణి కడప, హైదరాబాద్ కేంద్రాల్లో రవాణా విభాగంలో పని చేసిన మహమ్మద్ షఫీకుద్దిన్ కూడా ఈరోజు పదవీ విరమణ చేశారు. ఆకాశవాణి సిబ్బంది వారి సేవలను కొనియాడుతూ ఈ రోజు వారికి వీడ్కోలు పలికారు.

IPL EVE.

ఐపిఎల్ క్రికెట్ లో ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు ఛండీగడ్ మహరాజ యాదవేంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు, ముంబయి ఇండియన్స్ జట్టు ఆడతాయి. ఈ మ్యాచ్ లో విజేత వచ్చే నెల 1వ తేదీన పంజాబ్ కింగ్స్ తో జరిగే క్వాలిఫై 2 మ్యాచ్ లో తలపడతారు. ఈ విజేత జూన్ 3న జరిగే ఫైనల్స్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుతో ఆడతారు. కాగా, గత రాత్రి ఛండీగడ్ లో జరిగిన మొదటి

క్వాలిఫయ్యర్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు – పంజాబ్ కింగ్స్ ను ఓడించి ఫైనల్స్ చేరుకున్న సంగతి తెల్సిందే.

ఎస్.ఎస్.డి.

DAY- IMD WEATHER

దేశ ఈశాన్య ప్రాంతంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం వుందని భారత వాతావరణ శాఖ సూచించింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఛండీగడ్ లలో వచ్చే నెల 3 వరకు ఇదే వాతావరణం వుంటుందని తెలిపింది. కాగా, పశ్చిమబెంగాల్ గంగామైదానం, బీహార్, ఒడిషా, తమిళనాడు, పుదుచ్చేరి, కారయ్కాల్, కోస్తా కర్ణాటక, కేరళ, మాహే లలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వుంది. పశ్చిమ రాజస్థాన్ ప్రాంతంలో కొన్ని చోట్ల రేపటి వరకు వేడి గాలులు వీచవచ్చు.

ఎస్.ఎస్.డి.

**REV. J&K HM SHAH**

Union Home Minister Amit Shah today announced a special relief package for Line of Control residents affected by recent shelling from Pakistan. The Home Minister said that, in addition to the existing 90,000 underground bunkers, additional steps will be taken to strengthen the safety and support of border communities. Addressing a gathering in the town of Poonch after distributing appointment letters to the family members of victims killed in the shelling, the Home Minister said the administration is currently assessing the damage in the affected areas. The Central Government will provide all possible support to the victims' families. He said that the Indian Army had carried out Operation Sindoor, during which terrorist infrastructure across the border was targeted and destroyed. Mr. Shah emphasized that the operation was aimed solely at terrorist camps and not against civilians or security personnel in Pakistan. He added that, in response, Pakistan carried out shelling that hit civilian areas in J&K, including religious sites. Mr. Shah also said that development work in the region will continue, as it has since 2014, and that security forces will carry on with their operations against terrorism.

**IPL EVE.**

In IPL T20 Cricket, Gujarat Titans and Mumbai Indians are set to clash in an eliminator round today evening. The match is scheduled for 7:30 pm in

Maharaja Yadavindra Singh International Cricket Stadium in Chandigarh. The winner will progress to Qualifier 2 on June 1 to face Punjab Kings, with a coveted spot in the final against RCB on June 3 at stake. Royal Challengers Bengaluru stormed into the final after defeating table-toppers Punjab Kings by 8 wickets in the first Qualifier in Chandigarh last night. **<><><>**

**EVE. PM KANPUR VISIT**

Prime Minister Narendra Modi inaugurated and laid the foundation stone for 15 mega development projects worth over 47,573 crore rupees in Kanpur, Uttar Pradesh, this afternoon. He also flagged off the Kanpur Metro's new corridor between Chunniganj and Nayaganj. Addressing the gathering, the Prime Minister said that the entire world witnessed the anger and pain of daughters in the form of Operation Sindoor, and that India completely destroyed several terror hubs in Pakistan. He said the enemy, which was trembling during Operation Sindoor, should not be under any illusion, Operation Sindoor is not over yet. The Prime Minister said Pakistan's state and non-state actors can no longer play their games, and the enemy will be dealt with decisively. He said, it was the valour and courage of our armed forces that forced Pakistan to beg for a ceasefire.

**DAY- IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast widespread to light and moderate rainfall over Northeast part of the country during next 7 days. According to IMD, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, Chandigarh and Delhi will also witness similar conditions tii 3rd June. the weather agency also estimated very heavy rainfall over isolated heavy rainfall likely over Gangetic West Bengal, Bihar, Odisha, Tamil Nadu, Puducherry, Karaikal, Coastal Karnataka, Kerala, and Mahe. The weatherman said that fairly widespread to widespread light to moderate rainfall is accompanied by thunderstorms, lightning, and gusty winds is expected over Kerala, Mahe, and Karnataka during the next two days. According to the weather agency, isolated pockets of West Rajasthan are expected to witness heatwave conditions until tomorrow.

**GDP-GROWTH**

The country's real Gross Domestic Product (GDP) is estimated to grow by 6.5 per cent in the financial year 2024-25. In the last quarter of financial year 2024-25, real GDP has been estimated to grow by 7.4 percent. According to the Statistics and Programme Implementation Ministry, nominal GDP has witnessed a growth rateof 9.8 percent in the financial year 2024-25. Construction sector was the major driver of the economy during the last financial year with the estimatedgrowth of 9.4 per cent. Public administration, defence and other services sector growth is estimated 8.9 per cent during the financial year 20224-25. Financial, real estate and professional services' sector witnessed a growth of 7.2 per centin the same period. Real GDP or GDP at constant prices is estimated to attain a level of 187.97 lakh crore in financial year 2024-25 while the nominal GDP or GDP at current price is estimated to attain a level of 30.68 lakh crore rupees in the FY 2024-25.

**REV VAISHNAW- AI MISSION**

Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw has said that significant progress has been made in India AI Mission. Speaking at the India AI Mission - Make AI In India and Make AI for India event in New Delhi, Mr Vaishnaw said the Prime Minister Narendra Modi has a very clear vision of democratising of technology which means that technology should not be left in the hands of few but it should be accessible to large section of the society. He said, Common compute is very important part of the principle of democratising technology. On the occasion, Mr Vaishnaw also announced the second round of AI Compute Services empanelment through which another 16 thousand Graphic Processing Units-GPUs Common computing facility will be available for Startups, researchers and students. Later talking to media, Mr Vaishnaw informed that in the first round of empanelment , the compute facility of around 18 thousand was available and taking this altogether there is a facility of around 34 thousand GPUs.

( **Byte- Ashwini Vaishnaw in gnr mail** )

**During the event, the Union Minister announced the name of Startups for building India's Foundation Models and also felicitated I4C Hackathon winners. Speaking during the event, Principal Scientific Advisor to the government Prof Ajay Sood said that India is making strides towards shaping its future in the realm of Artifical Intelligence- AI.**

**( Byte- Prof Ajay Sood in gnr mail)**

**SHEKHAWAT-CII**

Union Culture and Tourism Minister Gajendra Singh Shekhawat stated that the perception of the entire world towards India has drastically changed as the perception of Indian citizens towards their own country has transformed positively. He made these remarks while addressing the CII Annual Business Summit in New Delhi today. The Minister highlighted that India is renowned for being culturally and historically rich and people from across the globe come here to gain knowledge and wisdom.

**GAJENDRA SINGH SHEKHAWAT BYTE-https://x.com/gssjodhpur/status/1928355917327737261**

Regarding India's tourism sector, the Minister noted that it has reached a very high level due to substantial infrastructural support provided by the Government. He further added that India is a country where domestic tourism holds greater potential than international tourism. The Minister said India has brought about a revolution in the tourism industry, which is projected to grow rapidly.

**RAJNATH-NAVY**

Defence Minister Rajnath Singh said today that the whole world is now acknowledging India's right to protect its citizens against terrorism. He emphasised that Pakistan must uproot the nursery of terrorism operating on its soil with its own hands. He called for the handing over of terrorists like Hafiz Saeed and Masood Azhar to India. He addressed officers and sailors onboard India's first indigenous aircraft carrier, INS Vikrant, off the Goa coast today.

The Defence Minister said, Operation Sindoor is not just a military action, but India's frontal assault against terrorism. He stated that if Pakistan resorts to anything evil or unethical, it will, this time, face the firepower and ire of the Indian Navy. Mr. Singh asserted that Pakistan needs to understand that time is up for the dangerous game of terrorism it has been playing since Independence. He added that anti-India activities are being carried out openly from Pakistani soil, and India is completely free to carry out every kind of operation against terrorists on both sides of the border and the sea. Commending the Indian Navy's silent service during Operation Sindoor, Mr. Singh stated that the mighty Carrier Battle Group ensured that the Pakistani Navy did not venture out.